

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

బుధవారం
14 అక్టోబర్ 2026

పేజీలు : 08



పట్టణీకరణతో కాంక్రీట్ ఎడారిగా శేరిలింగంపల్లి

పాతాళానికి పడిపోయిన భూగర్భ జలాలు...

- కనీస అవసరాలకు నోచుకోని అభాగ్యులు
- ప్రతి ఇంటికి ఇంకుడు గుంతను నిర్మించాల్సిందేనంటున్న సామాజికవేత్తలు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 12 (జనంసాక్షి) :

అంతకంతకూ పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం మౌలిక సదుపాయాల కల్పనలో క్రియాశీల పాత్రను పోషిస్తూ పట్టణీకరణకు బాటలు పరుస్తుండడంతో నగరం ఇందులో భాగంగా శేరిలింగంపల్లి ప్రాంతం శరవేగంగా పెరుగుతోంది. దీనికి తోడు సింహభాగం ముంబై జాతీయ రహదారి మీద విస్తరించి ఉండటంతోపాటు మంచి ఆవాస ప్రాంతం, విద్య, మెరుగైన వైద్యం, ఐటి కారిడార్, వ్యాపార రంగం శేరిలింగంపల్లి ప్రాంతానికి అదనపు వనరులు కావడంతో పరిసర ప్రాంతాల నుండి పోటెత్తుతున్న జనం శేరిలింగంపల్లి ప్రాంతాన్ని శరవేగంగా పట్టణీకరిస్తుండడం గమనార్హం!

ఎక్కడ చూసినా ఆకాశహర్మ్యాలు... కాంక్రీట్ ఎడారిగా శేరిలింగంపల్లి

రోజుకు సగటున వందల్లో ఇతర ప్రాంతాలు, రాష్ట్రాలనుండి ఉపాధి, ఇతర అవసరాల నిమిత్తం శేరిలింగంపల్లి ప్రాంతానికి కొత్తవారు వచ్చి చేరుతుండడంతో పట్టణీకరణతోపాటు శేరిలింగంపల్లి పరిమాణం సైతం అంతే గణనీయంగా విస్తరిస్తోంది. దీంతో ఆవాస ప్రాంతాలు, జనావాసాలు అవసరాలకు మించి ఉంటుండడంతో వ్యక్తిగత గృహాలనుండి పరిణామం జరిగి ప్రస్తుతం శేరిలింగంపల్లి ప్రాంతంలో ఎక్కడ చూసినా హైరైజ్ ఆకాశహర్మ్యాలు వెలుస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని మొత్తం కాంక్రీట్ తో కప్పేస్తుండడంతో కాంక్రీట్ ఎడారిగా మారిందనడంలో అతిశయోక్తి లేదు. ప్రస్తుతం శేరిలింగంపల్లి జోన్ పరిధిలో ప్రధానంగా మాదాపూర్, మియాపూర్, శేరిలింగంపల్లి మున్సిపల్ సర్కిళ్లు ఉండడంతోపాటు మౌలిక సదుపాయాలు, ఉపాధితోపాటు విద్య, వైద్యం ప్రపంచస్థాయిని అందుకోవడంతో జనాల తాకిడికూడా విపరీతంగా పోటెత్తి పాలన యంత్రాంగం ఊపిరి తీసుకొని సరైన ప్రణాళికలనుసైతం అమలు చేసేంత వెసులుబాటు లేకపోవడం ఆందోళన కలిగించే అంశం. ఈ తరుణంలో కొంతమంది బిల్డర్లు రాజకీయ పలుకుబడిని ప్రయోగిస్తూ మున్సిపల్ ను సైతంకాదని తమ సొంత ఆలోచనలకు రూపమిస్తూ ఇబ్బడి ముబ్బడిగా ఎప్పుడు పడితే అప్పుడు ఎక్కడ పడితే అక్కడ ఇష్టానుసారంగా నిర్మాణాలను చేపట్టడం ఒకవంతైతే మరోవైపు నిర్మాణాలు పూర్తయిన అనంతరం మిగిలిపోయే భవననిర్మాణ వ్యర్థాలనుకూడా అడ్డగోలుగా రోడ్లపై, ఖాళీ ప్రదేశాలలో పడవేస్తుండడంతో ప్రస్తుతం శేర్లింగంపల్లి ప్రాంతంలో ఏ ఏరియాను టచ్ చేసినా అంతా 'కాంక్రీట్ కాంక్రీట్' అన్న చందంగా మారడం ఆందోళన కలిగించే అంశం.





స్థాయికి మించిన నీటి వినియోగం... పాతాళానికి పడిపోయిన భూగర్భ జలాలు

మనిషి నిత్యవసరాలలో ప్రధానమైనది నీరు అనడంలో ఎలాంటి సందేహం లేదు. వ్యక్తి దైనందిన జీవితం నీరుతోనే మొదలై రాత్రి పడుకునేవరకు నీటితోనే ముగుస్తుందన్నది కాదనలేని నిజం. ఈ క్రమంలో అనధికార లెక్కల ప్రకారం 8 నుండి 9 లక్షల వరకు శేరిలింగంపల్లి జనాభా ప్రస్తుతం రోజువారి కార్యక్రమాలను కొనసాగిస్తుందంటే ఏ మేరకు నీటి అవసరాలు ఉంటాయో ఊహించవచ్చు. 70 గజాల నుండి మొదలు 200, 5 వందలు, వేల గజాలకు తోడు మై హోమ్ సంస్థ నిర్మించే ఆకాశహర్మ్యాలు ఏకంగా ఎకరాలకు ఎకరాలలో నిర్మాణానికి నోచుకుంటుండడం తెలిసిందే. దీంతో శేరిలింగంపల్లి ప్రాంతానికి ప్రధాన నీటి వనరు అయిన మంజీరా ఉన్నప్పటికీ అది ఏ కోశాన సరిపోకపోవడంతో నూతనంగా ఇల్లు కట్టిన ప్రతి ఒక్కరూ గదుల పరిమాణాన్ని బట్టి ఒకటి నుండి నాలుగు ఐదు పవర్ బోర్లను వేస్తుండడంతో ప్రస్తుత శేరిలింగంపల్లి ప్రాంతం తన సహజ స్థితిని కోల్పోయి పవర్ బోర్ల జల్లెడగా మారిందనడం కాదనలేని కటికనిజం. దీంతో భూగర్భ జలాలు సగటున ఈ ప్రాంతంలో 1000 అడుగులకు పైమాటే! అంటే ఎంతటి ప్రమాదకర స్థితిలో నీటి వనరు కొట్టుమిట్టాడుతుందో ఆలోచించాల్సిన విషయం. ఇక సిఎంసి(సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్) కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం నెలకొని ఉన్న మాదాపూర్, గచ్చిబౌలి, చందానగర్, లింగంపల్లి ప్రాంతంలో అయితే భూగర్భ జలాలను తోడుకోవాలంటే కనీసం 1300 అడుగుల లోతుకి బోర్ వెల్ ను దించాల్సిన దుస్థితి నెలకొనడం ఆందోళన కలిగించే అంశం.

"ప్రతి ఇంటికి ఇంకుడు గుంతను నిర్మించాల్సిందే...

కాంక్రీట్ ఎడారితో శేరిలింగంపల్లి ప్రాంతానికి పెనుముప్పు పొంచి ఉందని, దీనికి తోడు భూగర్భ జలాల రూపంలో ఉన్న నీటిని ఏగాదిగా పీల్చేస్తుంటే అతి కొద్ది రోజుల్లోనే శేరిలింగంపల్లి పరిధిలో బిందెడు నీళ్లు కరువైన ఆశ్చర్యపోనవసరంలేదని పలువురు మేధావులు, సామాజికవేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం శేరిలింగంపల్లి ప్రాంతం ఏ రంగం చూసుకున్న మొత్తం బడా బాబుల హస్తగతంతోపాటు విపరీతమైన రాజకీయ ప్రాబల్యం నెలకొని ఉండడంతో ఇక్కడి అధికార యంత్రాంగం ఉదాసీన వైఖరిని తప్ప ఏ విషయంలోనూ నియంత్రణను కలిగి లేరన్నది అక్షర సత్యం. ఎవరికి వారు ఇలా ఇష్టానుసారంగా భూగర్భ జలాలను తోడేస్తుంటే భవిష్యత్తు సమాజం ఇప్పటికే ప్రశ్నార్థకంగా మారిందని, మరికొన్ని రోజులైనా ఈ ప్రాంతంలో మనిషి మనుగడ సాధ్యం కావాలంటే భూగర్భ జలాలకు ప్రధాన మూలమైన ఇంకుడు గుంతల నిర్మాణం ఒక్కటే శరణ్యమని పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సైతం స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే చాలా నష్టం జరిగిపోయిందని, ఇకనైనా శేరిలింగంపల్లి నియోజక వర్గం ప్రజలు మేల్కొని విధిగా ప్రతి ఒక్కరు తమ ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకతను ఎత్తిచూపుతూ 'మున్ముందు నీళ్లు కావాలంటే... ఇప్పుడు ఇంకుడు గుంతను కట్టి తీరాల్సిందే'నని గట్టిగా వాదిస్తున్నారు. ఇంకుడు గుంతల వల్ల కొంతమేరనైనా నీరు భూమిలోకి ఇంకి అది భూగర్భ జల రూపంలో తిరిగి వినియోగంలోకి వస్తుందని తద్వారా మరికొంత కాలమైనా శేరిలింగంపల్లి ప్రాంతం జనసంచారంతో బాసిల్లుతుందని, లేనిపక్షంలో ఈ కాంక్రీట్ ఎడారిలో త్వరలోనే మనిషి కనుమరుగవ్వడం ఖాయమని సీనియర్ సిటిజన్స్ సైతం ముక్తకంఠంతో నొక్కి చెబుతుండడం ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అంశం!

దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న
కొడంగల్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్
అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



బొంరాస్ పేట, అక్టోబర్ 13 (జనం సాక్షి): మండల కేంద్రంతో పాటు,మెట్లకుంట,బురాన్ పూర్, తుంకిమెట్ల,రేగడి మైలారం, నందర్పూర్, చౌదర్పల్లిఏన్మేపల్లి, తదితర ప్రాంతాలలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత అమ్మవారు మంగళవారం అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఏన్మేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి సన్నిధిలో మంగళవారం కొడంగల్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బోయిని బాలరాజు, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

చేవెళ్ల, అక్టోబర్ 13 (జనంసాక్షి) దేవుని ఎర్రవల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ (పీటీఆర్) సామర్థ్యాన్ని 5 ఎంవీఏ నుంచి 8 ఎంవీఏకు పెంచే పనుల కారణంగా ఈనెల 14న పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు చేవెళ్ల టీజీఎస్‌పీడీసీఎల్ ఏఈ రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. దేవుని ఎర్రవల్లి ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఈ సమయంలో రామన్నగూడ, మిర్జాగూడ, న్యాలట, సింగప్పగూడ గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుంది. అలాగే సందీప్ వెంచర్ ప్రాంతంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత గ్రామాల ప్రజలు, విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని ఏఈ రాజేందర్ కోరారు.

బంట్వారం పోలీస్టేషన్ నూతన ఎస్సైగా పుండ్లిక్



బంట్వారం అక్టోబర్ 12 జనం సాక్షి :బంట్వారం పోలీస్టేషన్ నూతన ఎస్సైగా పుండ్లిక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏడాదికి పైగా ఎస్సైగా విధులు నిర్వహించిన వివిమల సైబరాబాద్కు బదిలీ కావడంతో ఆమె స్థానంలో పుండ్లిక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై పుండ్లిక్ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ విధులు నిర్వహిస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారం కోసం పోలీసులను సంప్రదించాలని సూచించారు.

శామీర్‌పేట్‌లో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం
వద్ద అన్న ప్రసాద వితరణ



శామీర్ పేట, అక్టోబర్ 13 (జనం సాక్షి)శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళ వారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్న దానం చేపట్టగా శామీర్ పేట కు చెందిన కీ. శే. వాసగౌని తులసయ్య గౌడ్ – సుశీల దంపతుల జ్ఞాపకార్థం వాసగౌని నరేష్ గౌడ్ వారి కుటుంబ సభ్యులు, దేశం మురళి గౌడ్ వారి కుటుంబ సభ్యులు సహకరించారు. అలాగే కంచన్ పల్లి గ్రామానికి చెందిన రవి వారి కుటుంబ సభ్యులు 50 కేజీల బియ్యం అన్నదానానికి అందించారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

హామీలు మరిచిన ప్రభుత్వం
బీఆర్ఎస్ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి



రంగారెడ్డి, అక్టోబర్ 13 (జనంసాక్షి):కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు మరిచిందని బీఆర్ఎస్ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కానుగుల మహేష్ రూపొందించిన దసరా, దీపావళి పండుగల శుభాకాంక్షల వాల్ పోస్టర్ ను మంగళవారం ఇబ్రహీంపట్నంలోని పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలందరికీ ముందుగా దసరా, దీపావళి పండుగల శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 హామీల పేరుతో ప్రజలను తీవ్రంగా మోసం చేసి అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు.ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా.. మహిళలకు తులం బంగారం, ఉచిత స్కూటీలు, నెలకు రూ.2,500 జీవన భృతి, విద్యార్థులకు ఉచిత ల్యాప్‌టాప్‌లు, పింఛన్ల పెంపు వంటి ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేకపోయిందని ఆరోపించారు. అమలు కాని పథకాలతో ప్రజలను దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసించారు. ఈ కార్యక్రమంలో బాటసింగారం సర్పంచ్ గౌరీ శంకర్, జాపాల్ సర్పంచ్ రవి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు, మున్సిపల్ బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ మడుపు వేణుగోపాల్, నాయకులు రాజు, జగదీష్, ముజాకీర్, బద్రీనాథ్, డొంకన్ గోపి గౌడ్, సోహెల్, వీరేష్, గౌతమ్ పాల్గొన్నారు.

ఎల్‌నినోని ఎదుర్కొనేందుకు కార్యాచరణ
జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



రంగారెడ్డి, అక్టోబర్ 13 (జనంసాక్షి) ఎల్‌నినో ప్రభావంతో రానున్న నెలల్లో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మండల, గ్రామస్థాయిలో పకడ్బందీ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న తొమ్మిది నెలల పాటు తాగునీటి సరఫరా, పశువులకు నీరు--పశుగ్రాసం, రబీ పంటల సాగు, గ్రామీణ ప్రజలకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన అనే నాలుగు ప్రధాన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గత వర్షాకాలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో భూగర్భజలాల లభ్యత తగ్గే అవకాశముందన్నారు. ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాలని స్పష్టం చేశారు. ప్రతి గ్రామం, ప్రతి ఆవాస ప్రాంతం వారీగా తాగునీటి సరఫరాపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీల మరమ్మతులు చేపట్టాలన్నారు. ఓవర్‌హెడ్ ట్యాంకుల నుంచి నీటి వృథాను అరికట్టాలన్నారు. ప్రత్యామ్నాయ నీటి వనరులైన బోర్లు, చేతిపంపులను గుర్తించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలన్నారు. పంపులు, మోటార్లలో తలెత్తే సమస్యలను 24 గంటల్లోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి వనరులకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లను ముందుగానే తనిఖీ చేయాలన్నారు. 15 రోజుల్లో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి అమలు ప్రారంభించాలని ఆదేశించారు. వేసవిలో పశువులకు తాగునీరు, పశుగ్రాసం కొరత ఏర్పడకుండా వ్యవసాయ, పశుసంవర్ధక శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వరి కోతల సమయంలో లభించే గడ్డిని వృథా చేయకుండా సేకరించి నిల్వ చేసుకోవాలని, గడ్డిని కాల్చకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రబీ సీజన్‌లో రైతులు పంటల ఎంపికపై శాస్త్రీయ అవగాహనతో నిర్ణయాలు తీసుకునేలా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ, స్వల్పకాలిక పంటలు, కూరగాయల సాగును ప్రోత్సహించాలని సూచించారు. వర్షాభావ పరిస్థితుల వల్ల వ్యవసాయ పనులు తగ్గే అవకాశం ఉన్నందున గ్రామీణ ప్రజలకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించేందుకు ఉపాధి హామీ పథకం కింద చేపట్టగల పనులను గుర్తించాలన్నారు. ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, విద్యుత్, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులు సమన్వయంతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి, డీఆర్ఓ శారదాదేవి, సీపీఓ సౌమ్య, జిల్లా వ్యవసాయ అధికారి సుజాత, జిల్లా ఉద్యానవన అధికారి సురేష్, గ్రౌండ్ వాటర్ అధికారి, ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

శామీర్ పేట్ ప్రభుత్వ ఐటీఐలో ఆయుధ పూజ, బతుకమ్మ సంబరాలు



శామీర్ పేట్, అక్టోబర్ 13(జనం సాక్షి)శామీర్ పేట్ లోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో దసరా పండుగను పురస్కరించుకొని ఆయుధ పూజ, బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థలోని పరికరాలు, యంత్రాలకు ఆయుధ పూజ నిర్వ హించి, బతుకమ్మ వేడుకలను సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి లుగా విచ్చేసిన ప్రముఖులు, పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పండుగ విశిష్టతను తెలియజేస్తూ, అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్ ఎస్సీ అభివృద్ధి అధికారి, టీజీఓల అధ్యక్షులు, కురుమూర్తి, టీజీఓ కార్యదర్శి,ఆర్. ఎం.వి. ఆనందరావు , ప్రిన్సిపాల్ హరి కృష్ణ, సంయుక్త కార్యదర్శి డి. రవీందర్ , శిక్షణాధికారి,. వెంకట రాజు , సూపరింటెండెంట్, ఎస్. షిర్లీ , సీనియర్ అసిస్టెంట్, పవిత్ర , డేటా ఎంట్రీ ఆపరేటర్, సరళ సహాయ శిక్షణాధికారి డి. నవీన్,అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జ్యోతి క్లబ్‌లో బతుకమ్మ సంబరాలు
ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్ అక్టోబర్ 13 (జనం సాక్షి)లింగోజిగూడ డివిజన్‌లోని జ్యోతి క్లబ్‌లో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ గాయని మంగ్లీ తన బృందంతో ఆలపించిన పాటలు, ఆటపాటలు కార్యక్రమా నికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జయచంద్రరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ కమల సుధీర్ రెడ్డి, మహిళా నాయకురాళ్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రఘువీర్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అనుచరుల దాడిలో సిపిఐఎం నాయకుడికి గాయాలు



రామంతాపూర్‌లోని రెండు శ్మశాన వాటికలకు రూ.72 లక్షల నిధులు

నేతాజీనగర్, రాజేంద్రనగర్ శ్మశాన వాటికల అభివృద్ధికి నిధుల మంజూరు త్వరలో ప్రారంభం కానున్న పనులు



ఉప్పల్, అక్టోబర్ 13 (జనం సాక్షి): రామంతాపూర్ ప్రాంతంలో నేతాజీనగర్, రాజేంద్రనగర్ శ్మశాన వాటికల అభివృద్ధి కోసం రూ.72 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కృషితో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) ద్వారా ఈ నిధులు కేటాయించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.మంగళవారం రామంతాపూర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి మందుముల పరమేశ్వర్ రెడ్డి మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని కలిసి నేతాజీనగర్, రాజేంద్రనగర్ శ్మశాన వాటికల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. ఈ అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ రూ.72 లక్షల నిధులను మంజూరు చేశారు. టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు వెల్లడించారు.ఈ సందర్భంగా మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రామంతాపూర్‌లోని నేతాజీనగర్, రాజేంద్రనగర్ శ్మశాన వాటికల్లో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అయితే గత పదేళ్లుగా ఈ శ్మశాన వాటికల్లో ఆశించిన స్థాయిలో అభివృద్ధి పనులు జరగలేదని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని శ్మశాన వాటికలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ నేపథ్యంలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి, రెండు శ్మశాన వాటికల అభివృద్ధి కోసం రూ.72 లక్షల నిధులు మంజూరయ్యేలా కృషి చేసినట్లు పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. టెండర్ ప్రక్రియ పూర్తయిన అనంతరం పనులు ప్రారంభమైతే స్థానిక ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.నిధుల మంజూరుపై రామంతాపూర్ కాంగ్రెస్ నాయకులు కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డికి, మందుముల పరమేశ్వర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సందీప్, రఫిక్, వల్లపు శ్రీకాంత్ యాదవ్, ఉదయ్ భాస్కర్ గంగపుత్ర, పూస సత్తి అన్న, షాగా శ్రీధర్, సచిన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

చిలుకానగర్ క్రైస్తవ శ్మశాన వాటిక అభివృద్ధికి రూ.25 లక్షల నిధులు

మందుముల పరమేశ్వర్ రెడ్డి కృషితో నిధుల మంజూరు,కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు, క్రైస్తవ మత పెద్దలు



ఉప్పల్, అక్టోబర్ 13 (జనం సాక్షి): చిలుకానగర్ డివిజన్ పరిధిలోని క్రైస్తవ శ్మశాన వాటికలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం రూ.25 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కృషి, సహకారంతో నిధులు మంజూరైనట్లు చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ తెలిపారు. ఈ నిధులతో శ్మశాన వాటికలో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో చిలుకానగర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తెలిపారు. డివిజన్‌లో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.చిలుకానగర్ డివిజన్ పరిధిలోని క్రైస్తవ శ్మశాన వాటికలో నెలకొన్న సమస్యలను గుర్తించి, అక్కడ అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రూ.25 లక్షల నిధులు మంజూరయ్యేలా పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఈ నిధులతో శ్మశాన వాటికలో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు.డివిజన్ అభివృద్ధిపై పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నందుకు డివిజన్ ప్రజల తరపున, క్రైస్తవ సంఘాల తరపున ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు రాజేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చిలుకానగర్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు స్వర్ణలత రూపోస్, ప్రధాన కార్యదర్శి మారపాక నాగయ్య పాల్, పాస్టర్లు జేమ్స్ రాజ్, కిరణ్ కుమార్, నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు మారపాక సాయిలు, ఫ్రాన్సిస్, గాంధీ, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు కొంపల్లి బాలరాజ్, చిలుకానగర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్, ఏ బ్లాక్ అధ్యక్షురాలు అమరేశ్వరి, మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు శ్రీరామ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మంచాల రఘు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, బి.ఎం. కిరణ్, రాంచర్ల బలరాం, కూరెల్లి యాదగిరి, జెర్రిపోతుల చంద్రయ్య, కొండ్ర రాములు, పగడం రామ నరసయ్య, రెబల్ భాస్కర్, మహిళా నాయకురాలు శోభ, యూత్ అధ్యక్షుడు నవకాంత్ రెడ్డి, తిజ్జు థామస్, మహేందర్, ఓర్సు రాజు, ఆసిఫ్, గుగ్గిల రాములు తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో ఆటో డ్రైవింగ్.. కారును ఢీకొట్టి ధ్వంసం

డ్రైవర్, ఆటో యజమానిపై కేసు.. ఆటో సీజ్ చేసిన మేడిపల్లి పోలీసులు



బోడుప్పల్-జనంసాక్షి::మద్యం మత్తులో ఆటోను అతివేగంగా అజాగ్రత్తగా నడిపి కారును ఢీకొట్టిన ఘటనలో మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి ఆటోను సీజ్ చేశారు.పోలీసుల వివరాల ప్రకారం..ఉప్పల్‌లోని స్వరూప్‌నగర్ కాలనీకి చెందిన పొగుల అజయ్‌రెడ్డి (30) ఈ నెల 11న సాయంత్రం ఎల్బీనగర్ నుంచి తన కారులో ఇంటికి వెళ్తున్నాడు. మార్గమధ్యంలోని రిషి స్కూల్ సమీపంలో ఎస్‌బీఐ బ్యాంకు వద్ద కుడివైపు వెళ్లేందుకు సిగ్నల్ ఇచ్చి వేచి ఉండగా,ఎదురుగా వచ్చిన ఆటో కారు ఢీకొట్టింది.ఆటో డ్రైవర్ ఎస్.రాము మద్యం మత్తులో డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు సంబంధిత వాహన పత్రాలు లేకుండా ఆటోను అతివేగంగా,నిర్లక్ష్యంగా నడిపినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ప్రమాదంలో కారు ముందు భాగంలోని హెడ్‌లైట్,బంపర్ పూర్తిగా దెబ్బతిన్నట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఈ ఘటనపై మేడిపల్లి పోలీసులు మోటారు వాహనాల చట్టంలోని వివిధ సెక్షన్ల ప్రకారం ఆటో డ్రైవర్ ఎస్.రాము, యజమాని కె. భీమ్‌రాజ్‌పై కేసు నమోదు చేశారు. ప్రమాదానికి కారణమైన ఆటోను సీజ్ చేశారు.ఇదే సమయంలో ఆటోలో వెనుక కూర్చున్న ఆర్. కృష్ణ మద్యం మత్తులో ఫిర్యాదుదారుడితో దురుసుగా ప్రవర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి అతనిపై పెట్టీ కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

బాలాజీ ఆలయ హుండీ ఆదాయం రూ.7.84 లక్షలు



అల్వాల్, అక్టోబరు 13 (జనంసాక్షి): దేవుని అల్వాల్‌లోని శ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం హుండీ లెక్కింపు నిర్వహించగా రూ.7,84,790 ఆదాయం లభించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సతీష్‌కుమార్ తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకుడు కే. మోహన్‌రెడ్డి పర్యవేక్షణలో భక్తుల సమక్షంలో హుండీ లెక్కింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రఘు పంతులు, శ్రీను పంతులు, వంశీ పంతులు, వెంకటరామిరెడ్డి, శివరామకృష్ణ, రామచంద్రరావు, సుమతిరెడ్డి, శారద, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

సీఐ శ్రీనివాస్‌కు సన్మానం



కేశంపేట, అక్టోబర్ 13 (జనం సాక్షి) : మండల నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన బి. శ్రీనివాస్ ను కేశంపేట గ్రామ నాయకులు, వార్డ్ సభ్యులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు బొజ్జం శ్రీశైలం యాదవ్ అధ్వర్యంలో సిఐ ను శాలవాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులకు తాము ఎల్లవేళలా సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దశరథం,కృష్ణయ్య,సతీష్,శ్రీను,ప్రవీణ్ రెడ్డి,రామచంద్రి,నగేష్, మహేష్, బాలరాజ్, పవన్ కుమార్ రెడ్డి,రమణ రెడ్డి,శేఖర్,యాదయ్య,అంజయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

దేవి నవరాత్రుల వేడుకల్లో పాల్గొన్న

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, అక్టోబర్ 13 (జనం సాక్షి): దేవి నవరాత్రుల పర్వదినాలను పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్, రామంతాపూర్ డివిజన్లలో నిర్వహించిన అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు.అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. నవరాత్రుల సందర్భంగా ఆలయాల్లో నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణం, భక్తుల సందడి మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, దేవి నవరాత్రులు భక్తి, ఆధ్యాత్మికత, సామాజిక ఐక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు పరస్పర ఐక్యతను బలోపేతం చేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అసంపూర్తి సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలి

గ్రీన్‌ల్యాండ్ కాలనీలో బీజేపీ ధర్నా



ఎల్బీనగర్, అక్టోబర్ 13 (జనం సాక్షి): బైరామల్‌గూడ డివిజన్ పరిధిలోని గ్రీన్‌ల్యాండ్ కాలనీలో ఐదు నెలలుగా అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించారు. రోడ్డు పనులు నిలిచిపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించకపోతే డిప్యూటీ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బైరామల్‌గూడ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఎరుకల మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గౌని వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు కంది శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఓబీసీ కార్యవర్గ సభ్యుడు బూరం ప్రకాష్, మల్లేష్ యాదవ్, లక్ష్మీకాంత్ రెడ్డి, మొగుతాల వెంకటేష్ గౌడ్, పాపిరెడ్డి, బాలాజీ కామిని, మమత, ఏలే బుచ్చయ్య, కాసం ధనంజయ, ధనంజయ, బిక్షపతి శెట్టి, రామేశ్వర్ జి, అశోక్, రంజిత్ గౌడ్, లక్ష్మణ్, అశోక్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ జామ్‌కు కారణమైన బోర్డులు, షెడ్ల తొలగింపు

మొయినాబాద్ ప్రధాన చౌరస్తాలో మున్సిపల్ అధికారుల చర్యలు



మొయినాబాద్ అక్టోబర్ 13(జనంసాక్షి): పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో రహదారులపై ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. దుకాణాల ముందు ఏర్పాటు చేసిన ప్రచార బోర్డులు, ఫ్లెక్సీలు, రేకుల షెడ్లను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. రహదారి పరిసరాల్లో ఆక్రమణల వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోందన్న నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.అయితే, తొలగింపు చర్యలపై వ్యాపారుల్లో చర్చ మొదలైంది. బోర్డులు, షెడ్ల తొలగింపునకు సంబంధించిన నిబంధనలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని పలువురు వ్యాపారులు కోరుతున్నారు. రహదారులపై ట్రాఫిక్ సమస్యలు తగ్గించేందుకు చేపట్టిన చర్యలను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

అండర్-19 జిల్లా క్రికెట్ జట్టుకు 15 మంది ఎంపిక

రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటేందుకు క్రీడాకారులు సిద్ధం



యాలాల అక్టోబర్ 13 (జనంసాక్షి) :తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-19 క్రికెట్ క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ ఆదివారం పూర్తయింది. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అనంతరెడ్డి గ్రౌండ్‌లో నిర్వహించిన ఈ ఎంపికల్లో జిల్లా వ్యాప్తంగా 42 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ కనబరిచిన 15 మందిని జిల్లా జట్టుకు ఎంపిక చేశారు.ఎంపికైన క్రీడాకారులు సోమవారం వరంగల్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అండర్-19 క్రికెట్ పోటీల్లో పాల్గొననున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రికెట్ ప్రతిభను వెలికితీసి, యువ క్రీడాకారులకు రాష్ట్రస్థాయిలో తమ నైపుణ్యాన్ని నిరూపించుకునే అవకాశం కల్పించడమే లక్ష్యంగా ఈ ఎంపికలు నిర్వహించినట్లు కోచ్‌లు జగన్నాథ్‌రెడ్డి, సతీష్, జిల్లా టీసీఏ కార్యదర్శి శరత్‌సింగ్ తెలిపారు.జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం యువ క్రీడాకారులకు ప్రోత్సాహాన్నిస్తుందని, భవిష్యత్తులో మరింత మెరుగైన ప్రతిభతో ముందుకు సాగేందుకు ఈ వేదిక దోహదపడుతుందని వారు పేర్కొన్నారు.

గుండెల్లో అభిమానం. గుండెపైన చిత్రం

ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కుమార్ రెడ్డి చిత్రాన్ని గుండెపై వేయించుకున్న యువకుడు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: (జనంసాక్షి) ఓ యువకుడు అభిమానంతో గుండెల్లో తన అభిమానాన్ని పెట్టుకొని గుండెపై చిత్రాన్ని వేయించుకున్నాడు నాయకులపై అభిమానం ఒక్కొక్కరికి ఒక్కొక్క రకంగా ఉంటుంది కానీ రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం చిన్నఎల్కిచర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు లక్ష్మణ్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి పై తనకున్న అపారమైన అభిమానంతో ప్రేమ ఆప్యాయతలతో నవీన్ కుమార్ రెడ్డి జన నాయకుడు అంటూ చిత్రపటాన్ని తన గుండెలపై టాటుగా వేయించుకొని అభిమానాన్ని చాటారు ప్రస్తుతం ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది..

స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీలో ధనలక్ష్మి అమ్మవారికి విశేష పూజలు



శంషాబాద్,అక్టోబర్13 (జనంసాక్షి)శంషాబాద్ ముచ్చింతల్ లోని దివ్యసాకేత క్షేత్రం, స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రాంగణంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు ధనలక్ష్మి అమ్మవారికి విశేష అభిషేకం, అలంకరణ, లక్ష కుంకుమార్చన నిర్వహించారు. ధనలక్ష్మి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారిని భక్తులు దర్శించుకుని, సిరిసంపదలు, సకల శుభాలు కలగాలని ప్రార్థించారు.

ఖానాపూర్‌లో వినాయక మండపం వివాదం.. ఆర్డీవోకు ఎస్సీ వర్గీయుల ఫిర్యాదు



చేవెళ్ల, అక్టోబర్ 13 (జనంసాక్షి) చేవెళ్ల డివిజన్ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో వినాయక మండపం ఏర్పాటుపై వివాదం నెలకొంది. గ్రామంలోని సర్వే నంబర్ 272లో వినాయక మండపం ఏర్పాటు చేసుకున్న ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన గ్రామస్థులు తమకు న్యాయం చేయాలని కోరుతూ మంగళవారం చేవెళ్ల ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. ఖానాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 272లో ఉన్న పురాతన దేవతా స్థలం వద్ద ఎస్సీ వర్గానికి చెందిన గ్రామస్థులు తాత్కాలికంగా వినాయక మండపాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అయితే, ఆ స్థలం తమ సామాజిక వర్గానికి చెందినదని పేర్కొంటూ గ్రామంలోని ఓసీ వర్గానికి చెందిన పెద్దలు అక్కడ మండపం ఏర్పాటు చేయవద్దని అభ్యంతరం తెలిపినట్లు పేర్కొన్నారు. మరోచోట స్థలం చూపిస్తామని చెప్పడంతో వారి మాటను గౌరవించి రైతు వేదిక పక్కన ఉన్న పశువుల ఆసుపత్రి భవనం ముందు వినాయక మండపాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు వివరించారు. సుమారు 20 ఏళ్ల క్రితం నిర్మించిన పశువుల ఆసుపత్రి భవనం ఇప్పటికీ నిరుపయోగంగా ఉందని, గ్రామంలో పశుసంపద తక్కువగా ఉండటంతో దానిని వినియోగించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామ పెద్దల సూచన మేరకే ఆ ప్రదేశంలో మండపాన్ని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. అదే సర్వే నంబర్‌లో తమ అనుమతి లేకుండానే సుమారు 30 అడుగుల ఎత్తైన ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతోపాటు వినాయక మండపాన్ని నిర్మించారని, ప్రస్తుతం పోచమ్మ గుడి నిర్మాణం కూడా చేపడుతున్నారని ఆరోపించారు. ఈ నిర్మాణాలకు సంబంధిత అధికారుల అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయంపై విచారణ జరిపించాలని కోరారు. గతంలో తెలంగాణ ప్రభుత్వం ఇదే సర్వే నంబర్‌లో 12 గుంటల భూమిని పల్లె ప్రకృతి వనం కోసం కేటాయించిందని, అక్కడ నాటిన మొక్కలు వృక్షాలుగా పెరిగాయని తెలిపారు. అయితే, అనుమతులు లేకుండా చెట్లను తొలగించి ఆలయ నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారం గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ పర్యవేక్షణలో జరుగుతోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. మరోవైపు, వినాయక మండపాన్ని తొలగించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి తమకు నోటీసు జారీ చేశారని ఎస్సీ వర్గీయులు తెలిపారు. ఒకే సర్వే నంబర్‌లో జరుగుతున్న ఇతర నిర్మాణాలపై కూడా విచారణ జరిపి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, తమ మండపం విషయంలో న్యాయం చేయాలని ఆర్డీవో పార్థ సింహా రెడ్డిని కోరారు.

40 ఏళ్లయినా దక్కని పట్టా హక్కులు: తహసిల్దార్‌కు వినతిపత్రం



యాచారం,అక్టోబర్ 13(జనం సాక్షి) మండల పరిధిలోని వివిధ గ్రామాలలో దాదాపు 40 సంవత్సరాల క్రితం వెట్టిచాకిరీ (బాండెడ్ లేబర్) నుంచి విముక్తి పొందిన ఏస్సీ ,ఎస్టీ , బీసీ కుటుంబాలకు ప్రభుత్వం భూములు కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు వారికి పట్టా హక్కులు కల్పించకపోవడం అన్యాయమని దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గండు నరసింహ అన్నారు. మంగళవారం యాచారం మండల తహసిల్దార్ కి సిటిజన్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ కన్వీనర్ బోడ ముత్యాలు ఆధ్వర్యంలో బాధితులతో కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని నల్లవెల్లి, మొండి గౌరెల్లి, ధర్మన్నగూడ, నజిక్ సింగారం గ్రామాల రైతులకు ప్రభుత్వం తక్షణమే వారు సాగు చేసుకుంటున్న భూములకు పట్టా హక్కులు కల్పించి, పట్టాదార్ పాసుపుస్తకాలు అందజేయాలని డిమాండ్ చేశారు. భూములకు హక్కులు లేక రైతులు ప్రభుత్వ పథకాలకు, రుణాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సీపీఎంసీ కన్వీనర్ బోడ కృష్ణ, జిల్లా కోఆర్డినేటర్ జోగు రమేష్, మండల కోఆర్డినేటర్ బడే భాగ్యమ్మలతో పాటు వివిధ గ్రామాల రైతులు కంబాలపల్లి జంగయ్య, బోర్గయ్య, యాదయ్య, ఎట్టి జంగయ్య, గోరటి చంద్రయ్య, యాదమ్మ, నరసమ్మ, కృష్ణయ్య, జోగు సత్యం, జోగు రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ ఉపాధిపై ప్రత్యేక దృష్టి సారించాలి

అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



రంగారెడ్డి జిల్లా ,ప్రతినిధి(జనంసాక్షి): ఎల్ నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ ఉపాధిపై ప్రత్యేక దృష్టి సారించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వ్యవసాయ, ఉద్యానవన,విద్యుత్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, పశుసంవర్ధక, గ్రామీణ అభివృద్ధి,పలు శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఎల్ నినో ప్రభావం,వర్షాభావ పరిస్థితుల వల్ల సమస్యలు గ్రామస్థాయిలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు కలెక్టర్ నారాయణరెడ్డి దిశ నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ... రానున్న తొమ్మిది నెలల పాటు తాగునీటి సరఫరా, పశువులకు నీరు, పశుగ్రాసం, రబీ పంటల సాగు, గ్రామీణ ప్రజలకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన కల్పించాలన్నారు.తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.మిషన్ భగీరథ పైప్ లైన్ లలో లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేపట్టాలన్నారు.ప్రతి కులాయికి ఆన్ ఆఫ్ సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ట్రాన్స్ ఫార్మర్లు, విద్యుత్ లైన్లను ముందుగానే తనిఖీ చేయాలన్నారు. పశుగ్రాసం కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. వరికోతల సమయంలో లభించిన గడ్డిని వృధా చేయకుండా సేకరించి నిల్వ చేసుకోవాలన్నారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ, స్వల్పకాలిక పంటలు, కూరగాయల సాగును ప్రోత్సహించాలన్నారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించేందుకు ఉపాధి హామీ పథకం కింద పనులను ముందుగానే గుర్తించి సిద్ధం చేయాలన్నారు.నీటి సంరక్షణ, వర్షపు నీటి నిలువ, భూగర్భ జలాలపెంపు, గ్రామీణ అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి,డిఆర్ఓ శారదాదేవి, సిపిఓ సౌమ్య, జిల్లా వ్యవసాయ అధికారి సుజాత, జిల్లా ఉద్యానవన అధికారి సురేష్, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భద్రేశ్వర సన్నిధిలో బతుకమ్మ కోలాహలం

పూల పండుగతో పులకించిన ఆలయం



తాండూరు అక్టోబర్ 13(జనంసాక్షి) తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని తాండూరు పట్టణంలోని శ్రీ భద్రేశ్వర దేవాలయ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు, ఆడపడుచులు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆలయ ప్రాంగణంలో కోలాహలంగా ఆడిపాడారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ చేసిన నృత్యాలు, పాటలతో భద్రేశ్వర ఆలయ ప్రాంగణం మార్మోగింది.తొమ్మిది రోజుల పాటు తొమ్మిది రకాల నైవేద్యాలతో అమ్మవారిని కొలుస్తూ, ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ బతుకమ్మ అని నిర్వాహకులు తెలిపారు. ఆడబిడ్డల సంతోషం, కుటుంబ శ్రేయస్సు కోసం ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దేవరయాంజాల్‌లో మూడు ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో దుర్గామాతలకు ప్రత్యేక పూజలు



శామీర్ పేట, అక్టోబర్ 13(జనం సాక్షి)శామీర్‌పేట డివిజన్ పరిధిలోని దేవరయాంజాల్ గ్రామంలో శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ, జై భవాని ఉత్సవ కమిటీ, శ్రీ హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత విగ్రహాలకు నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవార్లను పూజించి మొక్కులు చెల్లించుకున్నారు.శ్రీ హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద భరత నాట్యం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమాల్లో జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ పచ్చిమాట్ల నర్సింగ్ రావు గౌడ్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు పట్నం నర్సింహా రెడ్డి, రామాలయం మాజీ ధర్మకర్త పట్నం నర్సింహారెడ్డి, మాజీ వార్డు సభ్యుడు జూపల్లి శ్రీనివాస్, అలాగే శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ, జై భవాని ఉత్సవ కమిటీ, శ్రీ హనుమాన్ యూత్ అసోసియేషన్‌కు చెందిన ముగ్గురు ఉత్సవ కమిటీల సభ్యులు ఎల్లెంకి రఘువీర్ గౌడ్, చింతల శ్రీనికేతన్ రెడ్డి, రంగప్పగారి నాగరాజు గౌడ్, పొట్టోల్ల ఆనంద్, నేమూరి రామచందర్ గౌడ్, నక్క మురళి గౌడ్, కైరంకొండ మధుసూదన్ రావు, బిన్నీ శ్రీనివాస్ గౌడ్, పిన్నింటి సుధాకర్ రెడ్డి, కట్ట అనంతరెడ్డి, మిర్యాలకర్ హుసేన్, మేకల గణేష్, పట్నం రాం రెడ్డి, రంగప్పగారి మల్లికార్జున్ గౌడ్, కొడే శ్రీనివాస్, పొట్లచెరువు వినయ్ కుమార్, కొడే మహేష్, బుర్ర సాయికిరణ్ గౌడ్, కట్ట శ్రీకాంత్ రెడ్డితోపాటు పలువురు కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ అండ

నిత్యావసర సరుకుల అందజేతతో మానవత్వం చాటుకున్న ఫౌండేషన్



యాలాల అక్టోబర్ 13 (జనంసాక్షి) : విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమై కష్టార్జితం కోల్పోయిన బాధిత కుటుంబానికి కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ అండగా నిలిచింది. ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకుని నిత్యావసర వస్తువులు అందజేసి మానవత్వాన్ని చాటుకుంది.యాలాల గ్రామానికి చెందిన కుమ్మరి బుచ్చమ్మ ఇంట్లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో ఇంట్లోని వస్తువులతో పాటు కష్టపడి దాచుకున్న నగదు కూడా కాలిపోయింది. సుమారు రూ.50 వేల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితురాలు తెలిపింది. ఒక్కసారిగా జరిగిన ఈ ప్రమాదంతో బుచ్చమ్మ కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో పడింది.ఈ విషయం తెలుసుకున్న కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ సభ్యులు వెంటనే స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారికి అవసరమైన నిత్యావసర వస్తువులను అందజేసి, కష్టకాలంలో అండగా నిలిచారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధి, మాజీ జిల్లా కో-ఆప్షన్ అధ్యక్షుడు అక్బర్ బాబా మాట్లాడుతూ.. బాధిత కుటుంబానికి ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భవిష్యత్తులోనూ అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే మానవత్వానికి నిజమైన అర్థమని చాటిచెప్పిన ఫౌండేషన్ సేవలను స్థానికులు అభినందించారు.

ఉప్పల్ భగాయత్‌లో ఆర్ఆర్ఆర్ దాండియా గర్భ ఉత్సవ్

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు దాండియా ఉత్సవాలు ప్రతీకలు, మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్, అక్టోబర్ 13 (జనం సాక్షి): ఉప్పల్ భగాయత్‌లో నిర్వహించిన ఆర్ఆర్ఆర్ (రుద్రం రంగ్ రాస్) దాండియా గర్భ ఉత్సవ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు. ఉత్సవాల్లో పాల్గొని నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, దాండియా ఉత్సవాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని తెలిపారు. ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు యువతలో నూతన ఉత్సాహాన్ని నింపడంతో పాటు ప్రజల మధ్య స్నేహభావాన్ని, సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. సంప్రదాయ కళలు, సాంస్కృతిక వేడుకలను ప్రోత్సహించడం ద్వారా మన వారసత్వాన్ని భావితరాలకు అందించవచ్చని అన్నారు.ఉప్పల్ భగాయత్‌లో పెద్ద ఎత్తున ఈ వేడుకలను నిర్వహిస్తూ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించిన నిర్వాహకులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడంతో పాటు పండుగల ప్రాధాన్యతను మరింత చాటిచెబుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్‌తో పాటు సందీప్, సల్ల ప్రభాకర్, భాస్కర్, బాపిరెడ్డి, ప్రశాంత్, బాబీ, రఘు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



శామీర్ పేట్, అక్టోబర్ 13(జనం సాక్షి) జినోమ్ వ్యాలీ స్టేషన్ పరిధిలోని అలియాబాద్ చౌరస్తా రోడ్ సమీపంలో శుభం గార్డెన్స్ ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో కత్తి నర్సింలు (55) అనే వ్యక్తి మృతి చెందారు.జీనోమ్ వ్యాలీ సీఐ గురువయ్య గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం..లాల్ గడి మలక్‌పేట్ గ్రామానికి చెందిన కత్తి నర్సింలు సోమవారం రోజున తన కుమార్తె ఇంటికి ఎదులా పూర్ గ్రామానికి వెళ్లి తిరిగి సాయంత్రం అలియా బాద్ వద్ద బస్సు దిగి అలియాబాద్ ఎక్స్ రోడ్ సమీపంలోని శుభం గార్డెన్స్ ఎదురుగా రహదారికి ఎడమవైపు నడుచుకుంటూ వెళ్తుండగా, వెనుక నుండి వచ్చిన టి ఎస్ 07 యుఎల్ 2708 నంబరు గల బొలెరో వాహనం యొక్క డ్రైవర్ నర్సింలును డీకొట్టాడు.ఈ ప్రమాదంలో నర్సింలుకు తలకు తీవ్ర గాయమైంది. స్థానికుల సహాయంతో ఆయనను వెంటనే మెడిసిటీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా, చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందారు.ఈ ఘటనపై మృతుని భార్య కత్తి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ సీఐ గురువయ్య గౌడ్ కేసు నమోదు చేశారు. ప్రమాదానికి కారణమైన బొలెరో వాహన డ్రైవర్‌పై చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి హీరో శ్రీకాంత్ విరాళం

రూ.51వేలు అందజేసిన హీరో శ్రీకాంత్



మొయినాబాద్,అక్టోబర్13, జనంసాక్షి:మొయినాబాద్ మండల పరిధిలోని అమ్డాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా, హీరో శ్రీకాంత్ మంగళవారం తమ వంతు సహాయంగా రూ. 51,000 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ పవిత్రమైన ఆలయ నిర్మాణానికి భారీ సహకారం అందించిన హీరో శ్రీకాంత్ కు అయ్యప్ప కమిటీ సభ్యుల తరపున మరియు గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆ అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు శ్రీకాంత్ మరియు వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని కోరారు.

ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డితో డీసీసీ అధ్యక్షుడు జాదవ్ ధారాసింగ్ నాయక్ భేటీ



తాండూరుఅక్టోబర్13(జనంసాక్షి)రంగారెడ్డి--హైదరాబాద్--మహబూబ్‌నగ ర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రత్యేక దృష్టి సారించాలి: సీఎం రేవంత్ రెడ్డి ఆదేశంఢిల్లీ: ఢిల్లీలోని ముఖ్యమంత్రి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశానికి టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సమావేశంలో వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు జాదవ్ ధారాసింగ్ నాయక్, జిల్లా ఎమ్మెల్యేలు టి. రామ్మోహన్ రెడ్డి, బుయ్యని మనోహర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రంగారెడ్డి--హైదరాబాద్--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకులకు సూచించారు. వికారాబాద్ జిల్లాలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించి, అర్హులైన పట్టభద్రుల పేర్లు ఓటరు జాబితాలో నమోదయ్యేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను ప్రాధాన్యతతో చేపట్టి, అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం కల్పించేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.

పట్లూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక



మర్పల్లి అక్టోబర్ 13 (జనం సాక్షి) వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని పట్లూర్ గ్రామ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆర్. నరేందర్, ఉపాధ్యక్షుడిగా బి. శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీగా ఎన్. అనిల్ కుమార్, ట్రెజరర్ గా బి. చిట్టిబాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని యువజన సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ యువజన సంఘం అభివృద్ధికి అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని అందరు గ్రామ ప్రజలు సంఘ సభ్యుల సహకారం అందించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ స్వప్న సురేష్, రాజు, అంజయ్య, సుఖేందర్, రాములు, నిరంజన్ కుమార్, వార్డ్ మెంబర్లు లాలు కుమార్, నందు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

పీపుల్స్ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

కాగ్నా నదిలో బతుకమ్మల నిమజ్జనం



తాండూరు అక్టోబర్ 13(జనంసాక్షి) తాండూరు పట్టణంలోని పీపుల్స్ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో విద్యార్థులు, అధ్యాపకులు కలిసి బతుకమ్మ ఆడి పాడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా గడిపారు.అనంతరం అందరూ కలిసి కాగ్నా నది వద్దకు వెళ్లి సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రవీంద్ర రెడ్డి, అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం

డిపో మేనేజర్ ప్రవీణ్ కుమార్



తాండూరు అక్టోబర్ 13(జనంసాక్షి)తాండూరు డిపో పరిధికి సంబంధించి బుధవారం ఉదయం 11గంటల నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డిపో మేనేజర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రయాణికుల సమస్యలపై సెల్ నెంబరు 9063469572 ఫోన్ చేయాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జనంసాక్షి

మాట నిలబెట్టుకునే సోదర త్రయం

నాయకత్వం ముందుంటే... మనోహర్ రెడ్డి, వెన్నెముకగా... శ్రీనివాస్ రెడ్డి, అండగా... సత్యనారాయణ రెడ్డి





తాండూరు అక్టోబర్ 13(జనంసాక్షి) :
తాండూరు రాజకీయాల్లో ఒక పేరు చెబితే చాలు, వెంటనే మూడు పేర్లు మారుమోగుతాయి. స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి. ముగ్గురు సోదరులు. ముగ్గురి ఆలోచన ఒక్కటే. ముగ్గురి లక్ష్యం ఒక్కటే. ప్రజా సేవ. మనోహర్ రెడ్డి ప్రస్తుతం ఎమ్మెల్యేగా ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. సమస్య వచ్చిన వెంటనే స్పందించడం, గ్రామ గ్రామాన తిరగడం ఆయనకు అలవాటు. ప్రజలు చెప్పిందే శాసనం అని నమ్మే నాయకుడు. ఎమ్మెల్యే పదవి వచ్చినా కూడా నేల విడిచి మాట్లాడని వ్యక్తిత్వం.

వెన్నెముకగా శ్రీనివాస్ రెడ్డి.
ఎమ్మెల్యేకి అన్నింటా తోడుగా నిలిచేవారు ఆయన సోదరుడు శ్రీనివాస్ రెడ్డి. సీఈఓగా పరిపాలన పరంగా అనుభవం ఉన్న ఆయన, రాజకీయాల్లో వ్యూహకర్తగా పేరు తెచ్చుకున్నారు. పార్టీ వ్యవహారాలు, కార్యకర్తల సమన్వయం, నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికలు అన్నీ ఆయన చూసుకుంటారు. వెలుగులోకి రాకపోయినా తెరవెనుక నుండి తాండూరు రాజకీయాలను నడిపిస్తున్న కీలక శక్తి ఆయనే.

అండగా సత్యనారాయణ రెడ్డి.
మూడవ సోదరుడు సత్యనారాయణ రెడ్డి. ఆయన పాత్ర కూడా అంతే ప్రాముఖ్యం. గ్రామస్థులతో మమేకమవడం, చిన్న చిన్న సమస్యలను పెద్దవారి దృష్టికి తీసుకెళ్లడం, సేవా కార్యక్రమాల్లో ముందుండడం ఆయన బాధ్యత. అన్నలకు అండగా, ప్రజలకు చేరువగా ఉంటూ తన వంతు కర్తవ్యం నిర్వర్తిస్తున్నారు.

ముగ్గురు ఒకటైతే తాండూరుకు బలం.....
ఈ ముగ్గురి ప్రత్యేకత ఏమిటంటే, వాళ్ల మధ్య భేదాభిప్రాయాలకు తావు లేదు. ఒకరి మాట ఒకరు జవదాటరు. ఇంట్లో తీసుకున్న నిర్ణయం బయటకు వచ్చేసరికి అది ఒకే గొంతు అవుతుంది. అందుకే కార్యకర్తల నుండి సామాన్య ప్రజల వరకు అందరూ వీళ్లను త్రిమూర్తులు అని పిలుచుకుంటారు. గత కొన్ని సంవత్సరాలుగా తాండూరులో రోడ్లు, నీరు, విద్య, ఆరోగ్యం ఇలా ప్రతి రంగంలో వీరి ముద్ర కనిపిస్తుంది. పదవులు వేరైనా, పని మాత్రం కలిసే చేస్తారు. రాజకీయం అంటే అధికారం కాదు, బాధ్యత అని వీళ్లు నిరూపిస్తున్నారు. ఈ సోదర ప్రయాణం, ఈరోజు తాండూరు మొత్తానికి ఒక ఉదాహరణగా నిలిచింది. నాయకుడు, వ్యూహకర్త, సేవకుడు. ముగ్గురు కలిస్తేనే సంపూర్ణ పరిపాలన అని చెప్పడానికి త్రిమూర్తుల నిదర్శనం.

హిందూ శ్మశానవాటిక స్థలంలో ఫ్రీకాస్టింగ్ పనులు నిలిపివేత

- **స్థానికుల ఆందోళనతో నిర్మాణ పనులను అడ్డుకున్న కళ్లెం నవజీవన్ రెడ్డి**



హయత్‌నగర్, అక్టోబర్ 13 (జనం సాక్షి) :
హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని మునుగనూరు రోడ్డులో ఉన్న హిందూ శ్మశానవాటికకు సంబంధించిన స్థలంలో చేపడుతున్న ఫ్రీకాస్టింగ్ నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి స్థానిక ప్రజలతో కలిసి అడ్డుకున్నారు. సంబంధిత అధికారులు పూర్తి వివరాలు వెల్లడించకుండా నిర్మాణ పనులు చేపట్టడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేస్తూ పనులను నిలిపివేయాలని కోరారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ, సదరు స్థలం వివిధ కులాలకు చెందిన ప్రజల శ్మశానవాటికకు సంబంధించినదని పేర్కొన్నారు. స్థానిక ప్రజలకు కనీస సమాచారం ఇవ్వకుండా అక్కడ నిర్మాణ పనులు చేపట్టడం సమంజసం కాదని అన్నారు.
శ్మశానవాటిక స్థలం ప్రజల మనోభావాలు, సంప్రదాయాలతో ముడి పడి ఉన్నందున ఈ విషయంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, స్థలానికి సంబంధించిన భూ రికార్డులు, నిర్మాణ పనులకు సంబంధించిన అనుమతులు, ఇతర వివరాలను బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శ్మశానవాటిక స్థలానికి సంబంధించి ఎలాంటి సందేహాలు లేకుండా పూర్తి స్పష్టత ఇవ్వాలని, స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. శ్మశానవాటిక స్థలాన్ని పరిరక్షించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కళ్లెం నవజీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.

విద్యుత్ స్తంభాల మార్పిడి పనులను పరిశీలించిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్




బోడుప్పల్-జనంసాక్షి : మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బంగారుమైసమ్మ ఆలయం నుంచి చెంగిచెర్లకు వెళ్లే ప్రధాన రహదారి అభివృద్ధి పనులు మరో 10 రోజుల్లో ప్రారంభం కానున్నాయి.ఈ మేరకు రహదారిపై విద్యుత్ స్తంభాల మార్పిడి పనులను మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా రహదారి అభివృద్ధికి సంబంధించి చేపడుతున్న విద్యుత్ స్తంభాల మార్పిడి పనుల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ స్తంభాల మార్పిడి పనులతో పాటు రహదారి నిర్మాణ పనులను కూడా మరో 10 రోజుల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. రహదారి అభివృద్ధి పూర్తయితే బోడుప్పల్ నుంచి చెంగిచెర్లకు రాకపోకలు సాగించే ప్రజలకు, వాహనదారులకు మరింత సౌకర్యం కలగనుంది.పనుల నిర్వహణలో జాప్యం జరగకుండా సంబంధిత పనులను వేగవంతం చేయాలని, నిర్మాణ సమయంలో ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రహదారి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు పులకండ్ల జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొందుర్గులో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

నేడు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారంలో అమ్మవారి దర్శనం

కొందుర్గు, జనంసాక్షి: కొందుర్గు గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి రూపంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ సందర్భంగా సాయంత్రం 7 గంటలకు అమ్మవారికి వివిధ రకాల పూలు, పత్రిలతో విశేష అభిషేక మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులందరూ తమ ఇళ్ల నుంచి పూలు, పత్రి తీసుకువచ్చి పాల్గొనాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. పూజా కార్యక్రమం అనంతరం అమ్మవారికి మహానైవేద్యం సమర్పించనున్నారు.



మంగళ గౌరీ రూపంలో దర్శనమిచ్చిన బాల్కంపేట ఎల్లమ్మ

అమ్మవారిని దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, రంగపేట పీఠాధిపతి మదనానంద సరస్వతి

అమీర్‌పేట్ (జనం సాక్షి): శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బాల్కంపేట శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారు మంగళ గౌరీ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అమ్మవారిని దర్శించుకోగా, ఆయన వెంట సనత్‌నగర్‌కు చెందిన బీజేపీ నాయకులు ఉన్నారు. అలాగే రంగపేట పీఠాధిపతి పూజ్యులు మదనానంద సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఆలయ కార్యనిర్వహణాధికారి వినోద్‌రెడ్డి, ఆలయ సూపరింటెండెంట్ నాగరాజు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

మైలార్‌దేవ్‌పల్లిలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



రాజేంద్రనగర్, అక్టోబర్13(జనంసాక్షి) : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ వార్డు-117 పరిధిలో రూ.178.10 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, టీఎన్‌జీఓస్ కాలనీలో రూ.67 లక్షలతో పార్కు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డీసీ మల్లయ్య, ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

చేవెళ్లలో ఆర్ఎస్ఎస్ ప్రారంభిక్ శిక్షా వర్గ్



చేవెళ్ల, అక్టోబర్ 13 (జనంసాక్షి) : చేవెళ్ల ఖండ్ (షాబాద్) ఆధ్వర్యంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ప్రారంభిక్ శిక్షా వర్గ్‌ను చేవెళ్లలోని వివేకానంద కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సుమారు 100 మంది బాలలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలలకు క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, సమయపాలన, సంఘటితంగా పనిచేయడం వంటి అంశాలపై శిక్షణ అందించినట్లు తెలిపారు. బాలల్లో నాయకత్వ లక్షణాలు, దేశభక్తి, సేవాభావం పెంపొందించే లక్ష్యంతో ఈ శిక్షణా వర్గ్ నిర్వహించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. రెండు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమంలో బాలలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చూసి ఆకర్షితులై పలువురి చేరిక



కుత్బుల్లాపూర్ అక్టోబర్ 13 (జనం సాక్షి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 290వ డివిజన్, సుభాష్ నగర్‌కు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, నియోజకవర్గ అభివృద్ధికి పార్టీ చేస్తున్న కృషికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ఎం.డి. నదీమ్, ఎం.డి. తమ్మీజ్, ఎం.డి. రఫీక్, ఎం.డి. మునాఫ్, ఎం.డి. సమద్, ఎం.డి. షఫీ, ఎం.డి.ఉస్మాన్ , ఎం.డి. ఇర్ఫాన్, ఎం.డి. ఆవేజ్, ఎం.డి. అజాస్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో 290వ డివిజన్ అధ్యక్షులు ద్వారంపూడి నాగిరెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మైనారిటీ చైర్మన్ అబ్దుల్ గఫ్ఫార్, వైస్ చైర్మన్ ఖైమ్ పాషా, సాయిబాబా నగర్ డివిజన్ మైనారిటీ అధ్యక్షులు ఎం.డి. యాసీమ్, ఎం.డి. జబ్బర్, షేక్ ఇర్ఫాన్, రవి, రాజు, ఎం.డి. కైఫ్ తదితర సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఇంటి స్థలం కబ్జా చేశారని మహిళ ఆవేదన

- ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం
- తల్లిదండ్రుల స్థలం ఇతరులకు విక్రయించారని ఆరోపణ
- రెవెన్యూ అధికారులు స్పందించి న్యాయం చేయాలి



బంట్వారం అక్టోబర్ 13 జనం సాక్షి : తన తల్లిదండ్రులకు ప్రభుత్వం కేటాయించిన ఇంటి స్థలాన్ని కబ్జా చేసి, ఇతరులకు విక్రయించారని సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన మోత్కుపల్లి బాలమణి ఆరోపించారు. ఈ విషయంపై పలుమార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా, మండల రెవెన్యూ అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని ఆమె మీడియా ముందు విజ్ఞప్తి చేశారు. వివరాల్లోకి వెళితే.. వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన కొత్త హన్మమ్మ, బాలయ్య దంపతులకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డి హయాంలో ప్రభుత్వం ఇంటి స్థలం కేటాయించినట్లు బాలమణి తెలిపారు. ఆ స్థలానికి సంబంధించిన పత్రాలను అదే గ్రామానికి చెందిన ఈద్గి అనంతయ్య వద్ద ఉంచగా, తన తల్లిదండ్రులు మరణించిన అనంతరం ఆయన స్థలాన్ని ఆక్రమించుకున్నారని ఆరోపించారు. అంతటితో ఆగకుండా, 2 ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలి.తానే ఆ ఇంటి స్థలానికి వారసుడినని పేర్కొంటూ గ్రామానికి చెందిన మరో వ్యక్తికి విక్రయించారని వాపోయారు. ఈ విషయంపై బంట్వారం మండల తహసీల్దార్ను కలిసి సమస్యను వివరించగా, తనను బెదిరించి పంపించారని బాలమణి ఆరోపించారు. పలుమార్లు తన తల్లిదండ్రులకు కేటాయించిన ఇంటి స్థలంపై సమగ్ర జరిపించాలని విచారణ బాలమణి కోరారు. స్థలానికి సంబంధించిన పత్రాలను పరిశీలించి, వాస్తవాలను వెలికితీసి, తమ కుటుంబానికి న్యాయం చేయాలని జిల్లా, మండల రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. తమ తల్లిదండ్రుల పేరున కేటాయించిన ఇంటి స్థలాన్ని తిరిగి తమకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

బంట్వారం మండలంలో నూతన ఎస్సై పుండ్లికు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఘనంగా సన్మానం



బంట్వారం అక్టోబర్ 13 జనం సాక్షి : బంట్వారం మండల నూతన ఎస్ఐగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎస్సై పుండ్లిక్ను మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నూతన ఎస్సై కి మరియు డీఎస్పీ అంజయ్య ను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ, బంట్వారం మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖ తరఫున సహకారం అందించాలని కోరారు.
ఈ సందర్భంగా ఎస్సై పుండ్లిక్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో జీవించేలా పోలీసు శాఖ కృషి చేస్తుందని పేర్కొన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలకు ఏదైనా సమస్య ఎదురైతే పోలీసులను సంప్రదించాలని, ప్రజలు మరియు పోలీసుల మధ్య సత్సంబంధాలు ఉంటేనే సమాజంలో శాంతి భద్రతలు మెరుగుపడతాయని అన్నారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

శ్రీ సాయి ఎస్.వై. నగర్‌లో సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలకు త్వరలో పరిష్కారం!

- టెండర్లు ఓపెన్ అయ్యాయి.. త్వరలో పనులు ప్రారంభం
- కాలనీవాసులకు మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ హామీ



బోడుప్పల్-జనంసాక్షి : శ్రీ సాయి ఎస్.వై. నగర్ కాలనీలో నెలకొన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలకు త్వరలో పరిష్కారం లభించనుంది. కాలనీలోని లింకు రోడ్లలో సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు సర్వే నంబర్లు 68, 69లోని లేఅవుట్‌లో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు టెండర్లు ఓపెన్ అయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమయ్యేలా కృషి చేస్తానని మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ తెలిపారు.మంగళవారం ఉదయం 8 గంటలకు శ్రీ సాయి ఎస్.వై. నగర్ కాలనీలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని, మార్నింగ్ వాకింగ్ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడారు. కాలనీలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, పనులు ముందుకు సాగేలా చర్యలు తీసుకున్నందుకు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మైనారిటీ ప్రెసిడెంట్ షేక్ అక్బర్, కాలనీ అధ్యక్షుడు కాంతా రెడ్డి, కాలనీ పెద్దలు బాలకృష్ణారెడ్డి, సత్తయ్య, మునీర్, సూర్యప్రకాష్ రావుతో పాటు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు. కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేసి, సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన మాజీ డిప్యూటీ మేయర్ కొత్త కిషోర్ గౌడ్‌కు కాలనీవాసుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డ్రైనేజీ పనులు కూడా త్వరగా ప్రారంభించి, కాలనీ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.

రాజ్‌పుతానా రాయల్స్‌కు వరుసగా రెండో విజయం



ఖైరతాబాద్, అక్టోబర్ 13 (జనం సాక్షి) : ఆర్చరీ ప్రీమియర్ లీగ్(ఏపీఎల్) సీజన్-2లో డిఫెండింగ్ ఛాంపియన్ రాజ్‌పుతానా రాయల్స్ 6-0తో చెరో ఆర్చర్స్‌ను చిత్తు చేసింది. వరుసగా మూడు ఓటముల తర్వాత పుంజుకున్న రాయల్స్‌కు ఎల్లా గిబ్సన్(60/60), మెటె గజోజ్, సంగీత కీలకంగా నిలిచారు. చెరో తరఫున కేసీ కౌఫ్‌హోల్డ్, అతాను దాస్, కుమ్‌కుమ్ మోహోడ్ ఆడారు. ఈ విజయంతో రాజ్‌పుతానా రాయల్స్ ఆరు పాయింట్లకు చేరుకుంది. బుధవారం చెరో ఆర్చర్స్-పృథ్వీరాజ్ యోధాస్, కాకతీయ నైట్స్-రాజ్‌పుతానా రాయల్స్, చోళ చీఫ్స్-మైటీ మరాఠాస్ మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి.

ఖతార్‌లో నర్సింగ్ ఉద్యోగాలు

- మేడ్చల్ జిల్లా ఉపాధి శాఖ అధికారి ఎంరాధిక
- నెలకు రూ.95 వేల వరకు వేతనం
- టామ్‌కామ్ ద్వారా నియామకాలు.. 20-40 ఏళ్ల వారికి అవకాశం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13 (జనంసాక్షి) : విదేశాల్లో ఉద్యోగాలు పొందాలనుకునే నర్సింగ్ నిపుణులకు తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) ద్వారా ఖతార్‌లో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధి అధికారిఎం.రాధిక తెలిపారు. నర్స్ టెక్నీషియన్లు (ఎన్‌టీ), లైసెన్స్‌డ్ ప్రాక్టికల్ నర్సుల (ఎల్‌పీఎన్) పోస్టుల భర్తీకి తెలంగాణకు చెందిన అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. 20 నుంచి 40 ఏళ్ల వయసున్న మహిళలు, పురుషులు ఈ ఉద్యోగాలకు అర్హులని తెలిపారు.

అనుభవం తప్పనిసరి : ఖతార్‌లో హోమ్‌కేర్ సేవల్లో భాగంగా ఇంటి వద్ద రోగులకు సంరక్షణ అందించే విభాగంలో ఈ నియామకాలు చేపడుతున్నారు. నర్స్ టెక్నీషియన్ పోస్టులకు కనీసం ఏడాది, లైసెన్స్‌డ్ ప్రాక్టికల్ నర్స్ పోస్టులకు కనీసం రెండేళ్ల పని అనుభవం ఉండాలి. అభ్యర్థుల విద్యార్హతలు, క్లినికల్ నైపుణ్యాలు, ఆంగ్లంలో సంభాషించే సామర్థ్యం ఆధారంగా ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నారు. ఈ ఉద్యోగాలకు ప్రోమెట్రిక్ పరీక్ష అవసరం లేదని పేర్కొన్నారు.

రూ.73 వేల నుంచి రూ.95 వేల వేతనం

నర్స్ టెక్నీషియన్ పోస్టులకు ఎంపికైన వారికి నెలకు రూ.73 వేల వేతనం, లైసెన్స్‌డ్ ప్రాక్టికల్ నర్స్ పోస్టులకు ఎంపికైన వారికి నెలకు రూ.95 వేల వేతనం అందించనున్నారు.

ఎంపికైన వారికి సదుపాయాలు : ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగ వీసా, విమాన ప్రయాణ టికెట్, నిర్దేశిత పికప్/డ్రాప్ పాయింట్లకు రవాణా సౌకర్యం, వసతి, ప్రాథమిక వైద్య బీమా వంటి సదుపాయాలు కల్పించనున్నారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి సూచించారు. వివరాలకు సంప్రదించండి టామ్‌కామ్‌ఫోన్:08035524946 ఈ-మెయిల్: tomcomglobal@gmail.com

అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించడమే లక్ష్యం

కీసర, అక్టోబర్ 13 (జనంసాక్షి) : అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సులభంగా అందించడమే లక్ష్యంగా స్మార్ట్ రేషన్ కార్డుల విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పా రామారావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు పారదర్శకమైన రేషన్ సేవలు అందించేందుకు చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.
లబ్ధిదారులకు స్మార్ట్ కార్డుల పంపిణీ
దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని ఆర్జీకే కాలనీ బ్లాక్ నంబర్ 37లో ఉన్న రేషన్ షాపు వద్ద మంగళవారం లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ముప్పా రామారావు, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ముదిరాజ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ.. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రేషన్ సేవల్లో పారదర్శకత పెంపొందించడంతోపాటు లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ విధానం దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాములు, రవి, మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

30 ఏళ్లుగా తాగునీటి కోసం ఎదురుచూపులేనా?

- సల్బత్తాపూర్ ప్రజల గోడు ఎప్పుడు తీరేను?
- ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం.. సమస్యపై విచారణకు ఆదేశం



బంట్వారం, అక్టోబర్ 13 (జనంసాక్షి):
బంట్వారం మండలం సల్బత్తాపూర్ గ్రామంలో మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదు. ప్రభుత్వాలు మారినా, ప్రజాప్రతినిధులు, అధికారులు మారినా గ్రామ ప్రజల మంచినీటి కష్టాలు మాత్రం తీరడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి కోసం ఏళ్ల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితిపై సంబంధిత అధికారులు ఎప్పుడు స్పందిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారికి వినతిపత్రం సమర్పించారు. సల్బత్తాపూర్ గ్రామంలో దశాబ్దాలుగా తాగునీటి సమస్య కొనసాగుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారం చూపకపోవడం విచారకరమని ఆయన పేర్కొన్నారు.
వినతిపత్రాన్ని స్వీకరించిన కలెక్టర్ దీపక్ తివారి సమస్యపై తక్షణమే విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జడ్పీ సీఈఓ సుధీర్ సమక్షంలో ఇంట్రా ఈఈ రవికుమార్, బంట్వారం ఏఈడబ్ల్యూఈ దీరజ్‌లకు ఫోన్ ద్వారా సమాచారం అందించి, వినతిపత్రాన్ని వాట్సాప్‌లో పంపించారు. గ్రామానికి శాశ్వతంగా మంచినీటి సరఫరా కల్పించేందుకు అవసరమైన అంచనాలు సిద్ధం చేసి, త్వరితగతిన నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించినట్లు తెలిసింది. కలెక్టర్ ఆదేశాలతోనైనా తమ గ్రామంలో తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని సల్బత్తాపూర్ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మూడు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న తమ మంచినీటి కష్టాలకు అధికారులు ఇకనైనా శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అద్దె కార్లతో రూ.14.50 లక్షలకు టోకరా!

ఐదు కార్లు తనఖా.. నిందితుడి అరెస్ట్

కీసర, అక్టోబర్ 13 (జనంసాక్షి)



ట్రావెల్స్ పేరుతో కార్లను అద్దెకు తీసుకుని, యజమానులకు తెలియకుండా తనఖా పెట్టి రూ.14.50 లక్షలు కాజేసిన వ్యక్తిని కీసర పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి ఐదు కార్లు, మొబైల్ ఫోన్, ఫోర్జరీ పత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. శ్రీశైల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. రాంపల్లికి చెందిన వడ్డె మహేష్ (42) హరిత టూర్స్ అండ్ ట్రావెల్స్ నిర్వహిస్తున్నాడు. కార్ల యజమానులకు మొదట కొన్ని నెలలు అద్దె చెల్లించి, ఆ తర్వాత వాహనాలను తనఖా పెట్టి డబ్బులు తీసుకున్నాడు. మరో కారు బదిలీ కోసం నకిలీ పత్రాలు ఉపయోగించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు.. అక్టోబరు 13న నిందితుడిని అరెస్టు చేశారు. జవహర్‌నగర్ ఏసీపీ చక్రపాణి పర్యవేక్షణలో కీసర ఇన్స్పెక్టర్, ఎస్ఐ అనిల్‌కుమార్ కేసును ఛేదించారు.

శ్రీ సాయి ఎస్‌వైనగర్‌లో సీసీ రోడ్లు డ్రైనేజీ సమస్యలకు త్వరలో పరిష్కారం!

- టెండర్లు ఓపెన్ అయ్యాయి.. త్వరలో పనులు ప్రారంభం
- కాలనీవాసులకు మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ హామీ



బోడుప్పల్-జనంసాక్షి : శ్రీ సాయి ఎస్.వై. నగర్ కాలనీలో నెలకొన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలకు త్వరలో పరిష్కారం లభించనుంది. కాలనీలోని లింకు రోడ్లలో సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు సర్వే నంబర్లు 68, 69లోని లేఅవుట్‌లో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు టెండర్లు ఓపెన్ అయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమయ్యేలా కృషి చేస్తానని మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ తెలిపారు. మంగళవారం ఉదయం 8 గంటలకు శ్రీ సాయి ఎస్.వై. నగర్ కాలనీలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని, మార్నింగ్ వాకింగ్ సందర్భంగా కాలనీ వాసులతో మాట్లాడారు. కాలనీలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, పనులు ముందుకు సాగేలా చర్యలు తీసుకున్నందుకు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ మైనారిటీ ప్రెసిడెంట్ షేక్ అక్బర్, కాలనీ అధ్యక్షుడు కాంతా రెడ్డి, కాలనీ పెద్దలు బాలకృష్ణారెడ్డి, సత్తయ్య, మునీర్, సూర్యప్రకాష్ రావు, పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.



కొత్త కిషోర్ గౌడ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు

కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేసి, సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన మాజీ డిప్యూటీ మేయర్ కొత్త కిషోర్ గౌడ్‌కు కాలనీవాసుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డ్రైనేజీ పనులు కూడా త్వరగా ప్రారంభించి, కాలనీ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

హైదరాబాద్ డిఎంహెచ్ ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్

హైదరాబాద్, అక్టోబర్ 13 (జనంసాక్షి)



బస్తీ దవాఖానాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ సూచించారు. వైద్యాధికారులు, సిబ్బంది విధిగా సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను నిర్ణీత గడువులోగా 100 శాతం సాధించాలని స్పష్టం చేశారు. సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రి సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బస్తీ దవాఖానాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని, ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మురికివాడల్లో నివసించే పేద ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా క్రమం తప్పకుండా వైద్య సేవలు అందించాలన్నారు.

గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

గర్భిణీ అని తెలిసిన వెంటనే నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని డాక్టర్ పుట్ల శ్రీనివాస్ తెలిపారు. గర్భిణులకు నిర్ణీత సమయంలో వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు అవసరమైన ఆరోగ్య సేవలు, వ్యాధి నిరోధక టీకాలు సమర్థవంతంగా అందించాలన్నారు. తల్లి, శిశు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని, గర్భిణుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. వర్షాకాలం అనంతరం కూడా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ, వ్యక్తిగత ఆరోగ్య జాగ్రత్తలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. వ్యాధుల నివారణకు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలన్నారు.

లక్ష్యాల సాధనకు సమష్టి కృషి

జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సూచికల వారీగా సమీక్షించినట్లు డాక్టర్ పుట్ల శ్రీనివాస్ తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా సాధించేందుకు వైద్యాధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. వైద్య సేవల నాణ్యతను నిరంతరం మెరుగుపరుస్తూ, ప్రభుత్వ వైద్య సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా క్షయ నివారణ అధికారి, జిల్లా కుష్ఠు నివారణ అధికారి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అనిత, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సాయిబాబా, డాక్టర్ శ్రీకళ, డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ అశ్రిత, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్లు, డిప్యూటీ జిల్లా విస్తరణ మాధ్యమాధికారులు, ఇన్‌చార్జి మలేరియా అధికారి, జిల్లా కార్యక్రమ అధికారి, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

